

# అమ్మాయి ఆవకాయ



ఉదయంపూట టంచనుగా తొమ్మిదింబావుకు ఫోన్ రింగయిందంటే అది అమ్మాయి దగ్గర్నుండన్నమాట.

అమ్మాయి దేవిక హబ్సీగూడ స్ట్రీట్ నెం. 8 లోని గంగోత్రి అపార్టుమెంట్‌లోకి ఈమధ్యే మారింది.

అల్లుడు ప్రవీణ్ అశోక్ లేలాండ్ కంపెనీలో సివిల్ ఇంజనీర్‌గా గత పదిహేనేళ్ళనుండి పని చేస్తున్నాడు.

మనవరాలు నిత్యకు స్కూలు దగ్గరే.

మూణ్ణెల్ల క్రితం వరకు మేముంటున్న సుప్రభాత్ కాలనీలోనే మాకు తోడుగా మా ఇంటికి సమీపంలోనే అద్దె ఇంట్లో ఉండి... మేం అమెరికా వెళ్ళాక తోడుగా ఎవరూ లేరని ఒంటరిగా ఉండలేక-అటు మనవరాలు స్కూలుకు వెళ్ళిరావడం ఇబ్బంది కలుగుతుందని ఇల్లు మారింది.

మేం అమెరికానుండి వచ్చాక ఒంటరి వాళ్ళమయ్యాం.

విశాలమైన డూప్లెక్స్ ఇల్లు. క్రింద విశాలమైన హాలు. ఒక పడక గది. కిచెన్. పైన మూడు బెడ్రూములు, ఇంటినానుకొని ఉన్న విశాలమైన స్థలంలో మామిడి, దానిమ్మ, కొబ్బరి, జామ చెట్లు మాకు సరిపోయే కూరగాయ మొక్కలు.

అంతటి ఇంట్లో ఉండేది నేనూ, మా ఆవిడ నీరజ. నగరానికి కాస్త దూరమైనా ఇంటి చుట్టూ ఇంకా ఇండ్లు కట్టని ప్లాట్లూ వాటిలో పచ్చటి చెట్లు. కాస్త బోరు కొట్టినా మనస్సులు మాత్రం ఉల్లాసంగా ఉన్నాయి.

అమ్మాయి రోజుకు నాలుగైదుసార్లయినా ఫోన్జేస్తుంది తల్లికి. నేను మాట్లాడేది తక్కువ. వాళ్ళు మాట్లాడుకునేది ఎక్కువ. రోజూ అలా నాలుగైదు సార్లు మాట్లాడుకునే వారికేముంటాయి కొత్త విషయాలు? ఎక్కువగా మాట్లాడుకునేవి కూరలూ, చీరెల గురించే.

ఏడాదిన్నరలోపు మనవడు సాయి ఉదయాన్నే లేవక పోతే వాడ్నో కంట కనిపెడుతూ... లేస్తే వాడ్ని చంకనేసుకొని ఒంటిచేత్తో హడావుడిగా చేతనయినా కాకపోయినా అందుబాటులో వున్న సరుకులతో టిఫిను రెడీ చేసి ఎనిమిదిన్నరకు మనవరాలు నిత్యను స్కూలుకు పంపించి... తర్వాత తొమ్మిదిగంటలకే ఆఫీసుకు వెళ్ళే అల్లుడు ప్రవీణ్‌కు క్యారియర్ సర్ది... ఇద్దరూ తిని పోయాకే మిగిలిన టిఫినో, పోపన్నమో తిని ఓ పావు గంట మొహానికి పట్టిన చెమటను తుడుచుకుంటూ సోఫాలో రిలాక్సయి ఆ తర్వాత ఫోన్జేస్తుంది.

కానీ ఈరోజు తొమ్మిదిన్నరయినా అమ్మాయి నుండి ఫోను రాలేదు.ఏ క్షణాన్నయినా ఫోను రావచ్చని ఈలోగా టిఫెన్ కార్యక్రమం ప్రారంభిద్దామని వంటగదిలోకి జొరబడింది.

ఇంతలో ఫోను రింగయింది.

నీరజ వంటరూంలో మూకుడులో పోపు కార్యక్రమాన్ని అప్పుడే పూర్తి చేసుకొని... పోపు ఘాటుకు దగ్గుతూ కొంగుతో చేతులు తుడుచుకుంటూ వచ్చి సెల్లు ఆన్ చేసింది.

“ఆఁ... అమ్మా... ఏంజేస్తున్నావే...? ఫోన్ తొందరగా తీయలేదేంటి...?” అవతలినుండి అమ్మాయి.

“ఆఁ... ఏంలేదే... ఎప్పుడో మేం అమెరికా పొయ్యే

## కూతురు రాంరెడ్డి

ముందు ఫ్రిజ్‌లో పెట్టిపోయిన ఇడ్లీరవ్వ కనబడింది. ఓ చిన్న గ్లాసెడయింది. దాన్ని నాలుగు క్యారెట్ ముక్కలతో కలిపి ఉప్మా చేద్దామని...''

''ఇడ్లీ రవ్వతో ఇడ్లీలు చేసుకోక ఉప్మా ఏంటే...!?''

''ఆఁ... ఉన్న గింత గ్లాసెడు రవ్వకు... ఓ రోజంతా నానబెట్టి, ఇడ్లీపాత్రల్లో పెట్టి, ఆవిరిపట్టి... దానికోసం చట్నీ రుబ్బి, సాంబారు మరిగించి... అబ్బో అదో పెద్ద పని... అందుకే సింపుల్‌గా ఉప్మా అయితే నాలుగైదు నిమిషాల్లో రెడీ అవుద్ది. వెరైటీగా ఉంటుంది. పైగా గ్యాస్ ఆదా... సమయం తక్కువ... ఏ పచ్చడీ లేకుండా వేడి వేడిగా... అవసరమైతే నాలుగైదు చుక్కలు నెయ్యి వేసుకొని తింటే ఆ రుచే వేరు...''

''నువ్వు చెప్తుంటే నాకిక్కడ నోట్లో నీళ్ళూరుతున్నాయి''

''సరేగానీ ఇవాళ ఫోన్ చేయడం లేటయిందేంటి?''

''ఏంజెయ్యాలే. సాయి సంక దిగుతలేదు. ఇవాళెందుకో పొద్దుట్నుండి హటం చేస్తున్నాడు...''

''ఇంతకీ టిఫిన్ చేశావా లేదా?''

''సాయికి నిద్ర సరిపోలేదేమో... ఇప్పుడే పాలుబట్టి పడుకోబెట్టి పోపన్నం తిని నీకు ఫోన్ చేస్తున్నా... సరేగానీ పొద్దున్నే హన్మకొండ నుండి అత్తమ్మ ఫోన్జేసింది''

''ఏంటట...? అంతా క్షేమమేగదా...?''

## శ్రమ విలువను తెలుసుకో!

నాకు రూపాయి విలువ తెలుసు
ఎందుకంటే...
ఒక రూపాయి కోసం
మా నాలుకలపై గంజి మెతుకులు అంటించడం
కోసం
మా నాయిన పడ్డ తపన వెంట
సద్దిమూటలు మోశాను గనుక!
మా నాలుకలకు అంటిన
ఒక్కొక్క మెతుకుమీద కూడా
మా నాయిన చమట తడిని చూశాను గనుక!
అందుకే నేను
శ్రమ విలువనూ తెలుసుకోగలిగాను
నెలనెలా ప్రభుత్వ ఉద్యోగంతో
మీ అమ్మపంపే డబ్బులతో
సినిమాలు, షికార్లు, బేకరీలంటూ
ఎంచక్కా జల్సా చేస్తావు
చేసుకో నేను వద్దన్నానా మిత్రమా?
నీ డబ్బు నీ ఇష్టం
అయినా మండే ఎండల్లో
ఒళ్ళు ఒంచి కష్టం చేయనివానికి
పైసా విలువే తెలుసు!?
తడి ఆరిన గొంతుకతో
రోజులు రోజులు గడపని వానికి
ఆకలి పోరాటం ఏం తెలుసు!?
నిన్ను
ఓసారి నాగలికి కట్టేసి
చల్లా వెంట
పరుగులు తీయమంటే తెలుస్తుంది
పైసా విలువేమిటో...!
ఎండ అగ్నిగా మారి చెలరేగుతున్నప్పుడు
మోకాళ్ళ లోతుకు దిగబడుతున్న పొలంలోకి నెట్టి
ఒకపూటంతా
అవిరామంగా కలుపు తీయమంటే తెలుస్తుంది
శ్రమ విలువేమిటో...!!

భారతీయుడు

''అంతా క్షేమమేగానీ... నిన్ను మెచ్చుకుంది అత్తమ్మ...!''

''ఎందుకే...!?''

''పోయినసారి నువ్వు నాకు పెట్టిచ్చిన ఆవకాయ పచ్చడి జాడీనిండా తీసుకుపోయింది... మొన్నటివరకూ వాడుకున్నారట. ఎక్కడ తిన్నా నువ్వుపెట్టిన పచ్చడంత టేస్టు లేవట... నీ పచ్చడే చాలా టేస్టుందట''

మా ఆవిడ ఉబ్బి తబ్బిబ్బయింది.

''ఈసారికూడా నువ్వు పెట్టిన ఆవకాయ పచ్చడే కావాలట...''

ఆమాటలకు గాలితీసిన ట్యూబులా డీలాపడి పోయింది మా ఆవిడ. 'ఈసారి నాకసలే చాతకావట్లేదు. ఈ ఏడు పచ్చడి జోలికే పోగూడదనుకున్నాను... మండి పోతున్న ధరల్తో బోల్డంత ఖర్చు, శ్రమ... నేనే మా శివ సనగండ్ల అక్కను వాళ్ళు పెట్టుకునే పచ్చడిలో నాలు గైదు కాయలు ఎక్కువగా పెట్టి ఓ చిన్న జాడీ పంపించ మని అడగాలనుకుంటున్నాను' అని అనాలనుకొని అనలేక ఊరుకుంది... అమ్మాయి అపార్ధం చేసుకుం టుందని.

నీరజ మనసులో ఉన్న ఈ మాటలు నాకు తెలుసు. ఎందుకంటే రెండ్రోజుల క్రితం ఈ మాటలు నాతో అంది.

''మాట్లాడవేందే...? మా అత్తమ్మ నా పచ్చడి తీసు కెళ్ళి నన్ను మెచ్చుకోకుండా నిన్ను మెచ్చుకుంటుంటే సైలెంటుగున్నవేంటి...!?''

''ఏంలేదే... పచ్చడి పెట్టిస్త... కానీ...?''

''కానీ ఏవిటీ...!? ఏదో అనుమానపడ్తున్నావ్?''

''అనుమానమేంలేదే... ఇంకా పచ్చళ్ళ సీజను స్టార్టు కాలేదు. మార్కెట్టుకు ఇప్పుడిప్పుడే పచ్చడి మామిడి కాయలు వస్తున్నాయట... కాయ ముదరకపోతే పచ్చడి మంచిగుండదు... పైగా తొందరగా చెడిపోతుంది... అందుకే నాల్రోజులాగితే బాగుటుందనీ...''

''సరే... నాల్రోజుల తర్వాతే పెడుదువుగానీ... ఈసారి పోయినసారికంటే ఆవకాయ కాస్త ఎక్కువగా పెట్టాలే. కొద్దికొద్దిగా అల్లం, బెల్లం, నువ్వుపిండి పచ్చళ్ళు కూడా పెట్టాలే... ఎందుకంటే పోయినసారి పెట్టిన ఆవకాయ పచ్చడి ఎప్పుడో అయిపోయింది''

మా ఆవిడకు నెత్తిమీద పెద్ద మామిడికాయ పడ్డట్ట యింది. ఉలిక్కిపడింది.

''ఎంత...!?'' అంది తెప్పరిల్లకుండానే.

''మొత్తం కాయలు 120 తీసుకుందామనుకుంటున్నాను. అందులో 50 ఆవకాయ, 30 తరుగుపచ్చడి, 20 నువ్వు పిండి పచ్చడి, 15 బెల్లం పచ్చడి, 10 అల్లం పచ్చడి... వీటిని దృష్టిలో పెట్టుకుని ఏమేం వస్తువులు కావాలో రాసి డాడీతో పంపించు''

''సరే...'' అంది నీరజ.

అటూ... ఇటూ రెండు సెల్లాగిపోయాయి.

మా నీరజ మొహంలో దిగులు చోటు చేసుకుంది. శూన్యంలోకి చూస్తూ కూర్చుంది, ఏం మాట్లాడకుండా.

నాకు జాలేసింది.

''ఎందుకోయ్ అలా బాధపడతావ్. నీకు తోడుగా నేనుంటాను... డోంట్‌వర్రీ...!'' అన్నాను.

''మీ మగాళ్ళు అలాగే అంటారు... తీరా సమయా నికి చేతులెత్తేస్తారు... ఆవకాయ పచ్చడి పెట్టాలంటే మాటలా...!? అందులో ఐదురకాల పచ్చళ్ళంటుంది అమ్మాయి...''

''కానీవోయ్...! మరీ మంచిదేనాయె...! కాస్త శ్రమ యినా స్వామి కార్యంతోపాటు స్వకార్యం నెరవేరు తుంది''

''ఏంటీ మీరనేది...!? నాకేమీ అర్ధంకాలేదు!!?''

''చెప్తా... తర్వాత చెబుతాలే...!''

❖ ❖ ❖

సరుకుల లిస్టుతో అమ్మాయి దగ్గరికి పోతూ పోతూ దార్లోనే ఉంది కదా అని ఉప్పల్ రైతు బజార్లోకి జొర బడ్డాను.

ఒకవైపు పచ్చడి మామిడికాయలు కుప్పలు వరుసగా ఉన్నాయి. కాయలు నాలుగైదు పరిమాణాల్లో ఉన్నాయి. కొనుగోలుదారులు కూడా గుంపులు గుంపులుగా ఉండి బేరమాడుతున్నారు. ధరల పరిస్థితి కనుక్కోవడానికి అటువైపు వెళ్ళాను. అమ్మకందారులు నన్ను చూసి దాదాపుగా నాపై విరుచుకుపడ్డట్టుగా వచ్చి మా కాయలు బాగున్నాయంటే మా కాయలు బాగున్నాయనీ... 'రుమానీ, తెల్లగులాబీ, నాటు, పీచు, కండ కొబ్బరి వగైరా వగైరా పేర్లు చెబుతూ ఉక్కిరిబిక్కిరి చేశారు.

కొనడానికి రాలేదు బాబూ ధరలు కనుక్కోవడానికి వచ్చానని సున్నితంగా వారిని తిప్పికొట్టాను.

ఒక్కొక్క కుప్ప దగ్గర ఒకటీ రెండు కాయలు సాంపులుగా కట్ చేసి పెట్టి అవసరమైన వారికి కాయ నాణ్యత, పులుపు రుచి కోసం చిన్న ముక్క కట్‌చేసి ఇస్తున్నారు.

ధరలు చూస్తే ఒక్కొక్క కాయ 6 నుండి 4 రూపాయల వరకు ఉన్నాయి.

వాటికి సమీపంలో కత్తిపీటలతో ముక్కలు కట్ చేసే వాళ్ళ దగ్గరయితే క్యూ కట్టి ఉన్నారు. వారి రేటు వాకబు చేస్తేకాయ కొక్కింటికి రెండు రూపాయలని చెప్పారు. నాలుగు రూపాయల కాయ కొంటే రెండు రూపాయలు తరిగిన వాడికన్నమాట.

ఇక వాడికి కాయలు కడగడానికి కూడా ఓపిక కానీ తీరికగానీ లేక చెప్పేవి వినిపించుకోకుండా వాడిపని వాడు చేసుకుపోతున్నాడు. జీడి మరకలు శుభ్రంగా తీసి కాయలు కడగాలంటే పక్కనే బక్కెట్టులో ఉన్న మురికి నీటిలో ఇలా ముంచి అలా తీసి ప్రక్కన కూచున్న భార్యతో తుడిపించి తరుగుతున్నాడు. అశుభ్రతను చూస్తే అసహ్యంగా అనిపించింది.

అమ్మాయి దగ్గరికి వెళ్ళి లిస్టిచ్చి పచ్చడిక్కావలసిన సరుకులు ఏఏ వెరైటీతో సరుకుల లిస్టుపైనే రాసి తాజా మామిడికాయలు తీసుకొని రమ్మని చెప్పాను. కాయలు మాత్రం మార్కెట్లో తరగకుండా తీసుకురమ్మని మరీ మరీ చెప్పాను. ఎందుకంటే శుభ్రంగా కడిగి ఆ పనేదే నేనే చేయాలని నిశ్చయించుకున్నాను.

❖ ❖ ❖

మా ఆవిడ నీరజను మెచ్చుకోవడంకాదుగానీ ఏ

## చూపుడు వేలు

వాళ్ళవైపు వేలు చూపిస్తే
నాకేసి నాలుగు వేళ్ళు కనపడుతున్నాయి
భావసారూప్యం లేని మాటలు
పొంతనలేని వాగ్దానాలు!
ఎవరు ప్రాణాలతో బ్రతికి వున్నారో
ఎవరు క్షతగాత్రులై పడివున్నారో
విశ్వామిత్రుడులా త్రిశంకుస్వర్గంలో
చావు బ్రతుకుల మధ్య వ్రేలాడుతున్నారో
ఇక్కడో రాలు!
ఎక్కడో మొండెం
కకావికలైన శరీరాలు
చితికి ఛిద్రమైన బ్రతుకులు
రైలు గమ్యం చేరుస్తుందని
గంపెడంత ఆశ
వెర్రిభ్రమ
ఇంతటి దుర్మార్గానికి ఏ విష సంస్కృతి
రంగుల చొక్కా తొడిగింది
ఎవరిది ఏ వాదం?
ఎవరిది ఏ మతం
ఈ దారుణానికి పునాదులు ఎక్కడ?
ఎంతటి వ్యూహాలు! ప్రతి వ్యూహాలు
ఎవరిని ఉద్ధరించటానికి
ఎవరి ఊపిరి తియ్యటానికి రైలు పట్టాలమీద
బాంబుల
విస్ఫోటనాలు
దారుణ మారణహోమం
ఏ సిద్ధాంతాన్ని స్థిరపరుస్తున్నాయి
ఎవరు సమాధానం చెపుతారు
కలత నిద్రలో ఆరిన పసుపు పారాణి
ఓ తల్లికి గర్భశోకం
మరో తల్లికి భర్త వియోగం
వారి వారి జీవితాలను ఎవరు తిరిగి తెస్తారు!
చర్చలు సాగుతూనే వుంటాయి
భ్రమలు తొలగవు
నా వేలి చూపు ఎటు?

**వేలూరి కౌండిన్య**

పని చేసినా నియమంగా, నిబద్ధతగా చేస్తుంది. ఏ వంట చేసినా తక్కువ నూనె, తక్కువ కారం, తక్కువ ఉప్పుతో నలుగురు మెప్పు పొందే రుచికరమైన వంటలు చేస్తుంది.

బంధువులయితే ఆవిడ చేసిన వంటల్ని తెగమెచ్చు కుంటారు. వెరైటీ వంటలు ప్రయోగం చేసి అప్పుడ ప్పుడు పత్రికలక్కూడా రాస్తుంది.

నాకు బీపీ, షుగరూ లేకపోయినా కాస్త ఉప్పు ఎక్కువ గానే కావాలంటాను. కూర వండి ఎలా ఉందంటే నేను సమాధానం చెప్పకపోతే పాపం నొచ్చుకుంటుంది. మొహంమీద ఉన్న విషయం చెబితే ఆగంచేస్తుంది.

ఈ సోదంతా ఎందుగ్గానీ మామిడికాయ పచ్చళ్ళ దగ్గరికొద్దాం.

నేను చెప్పినట్టుగా నాటు, తెల్లగులాబీ, రుమానీ, పీచు, కండ కొబ్బరి మామిడికాయలు అమ్మాయి తెచ్చింది. గత రాత్రే మా ఆవిడ బకెట్లనిండా నీళ్ళు పోసి విడివిడిగా అందులో వేయడంవల్ల వాటికంటు కున్న జీడి, పూర్తిగా తొలిగిపోయింది. మెత్తటి గుడ్డతో వాటిని తుడిస్తే అవి నిగనిగా మెరిసిపోతున్నాయి.

120 కాయలు కొసరుతో 125 కాయలు విడివిడిగా చేసిపెట్టి నీరజ ముందుగా పాడుల కార్యక్రమాన్ని ప్రారంభించింది.

అల్లం కడగడం, వెల్లుల్లి పొట్టు తీయడం ఇత్యాది తేలిక కార్యక్రమాన్ని అమ్మాయికప్పగించింది.

ఇక నేను చేయవలసిందల్లా ముక్కలు తరగడమే.

అందుక్కావలసిన పెద్ద కత్తి ఇంట్లో లేదు. చాకుతో అయితే పిక్క తెగదు. బలప్రయోగం చేస్తే ముక్క చిట్లి పోయి పచ్చడి అసహ్యంగా కనబడుతుంది. ఏం చేయా లబ్బా అని ఆలోచిస్తుండగా మా పని మనిషి లక్ష్మి క్రితం రోజు మా వెనుక ఇంటి జగదీశ్వర్‌రావు వాళ్ళు పెద్ద కత్తిపీటతో కాయలు తరుక్కున్నట్లు తీయని కబురు చెప్పింది.

నా మనసు కాస్త స్థిమితపడింది.

వెళ్ళి అడిగాను...

"ఎంత మాటన్నయ్యా... తీసుకెళ్ళండి... నిన్న వది నమ్మ సహాయం సలహాలతోనే రెండు రకాల పచ్చళ్ళు పెట్టాను. బాగా కుదిరాయి" అంటూ కత్తిపీట అప్పగిం చింది వాళ్ళావిడ. నేనగడగమే మహా భాగ్యమన్నట్లు సంతోషపడి.

తాతల్నాటి అతిపురాతనమైన కత్తిపీట అది. పెద్ద తుమ్మ మొద్దుకు బిగించిన కత్తి కాస్త పదును తక్కువగా ఉంది. నాపరాయితో పదును చేసి శుభ్రంగా కడిగి తుడిచేసరికి నీరజ పసుపు కుంకుమ తెచ్చి కత్తిపీట కర్రకు బొట్లు పెట్టింది. పచ్చడి మామిడికాయ తరిగే ముందు అలా చేయడం పురాణ సాంప్రదాయమంది.

ఆవకాయ పచ్చడికోసం నాటు మామిడికాయలు 50, తరుగు పచ్చడికోసం తెల్లగులాబీలు 30, నువ్వు పచ్చడికోసం రుమానీలు 20, బెల్లం పచ్చడికోసం పీచుకాయలు 15, అల్లం పచ్చడికోసం కండకొబ్బరి 10 విడివిడిగా కావలసిన పరిమాణాల్లో తిరిగిపెట్టేసరికి మధ్యాహ్నమయింది. నా తలప్రాణం తోకకొచ్చినట్ట యింది. చేతులు నొప్పులు పెట్టి బొబ్బలొచ్చాయి. అయినా కాయకొక్కింటికి రెండు రూపాయలు కట్టింగ్ చార్జీల ఖర్చు తప్పిందన్న తృప్తి సంతోషాన్ని కలిగిం చింది.

మధ్యాహ్నం బోజనాలయ్యాక పచ్చళ్ళ కార్యక్రమం ప్రారంభించి సాయంత్రం ఆరుగంటలవరకు విశ్రాంతి లేకుండా శ్రమించి ఐదురకాల పచ్చళ్ళు సిద్ధం చేసి జాడీ ల్లోకి నింపింది నీరజ.

చూస్తే ఒక్కొక్క పచ్చడి ఒక్కొక్క అందాన్ని సంత రించుకుంది. ఘుమఘుమలాడుతూ దేనివాసన దానిదే. ఇప్పుడే తినాలన్నట్లు ఆకర్షణీయంగా కన బడుతూ నోటిలో నీరూరిస్తున్నాయి.

ఇక మా అమ్మాయి ఆనందానికి అంతేలేదు.

"థ్యాంక్సమ్మా...! నీరసంగా ఉంది నీకు చేతకాక పోయినా నామీదున్న ప్రేమతో ఇన్నిరకాల పచ్చళ్ళు పెట్టి ఇచ్చావ్..." అంటూ కాంప్లిమెంటుగా ఆప్యాయంగా అమ్మను కౌగిలించుకుంది.

❖ ❖ ❖

"స్వామి కార్యంతోపాటు స్వకార్యం నెరవేరుతుం దని ఆ విషయమేంటో తర్వాత చెప్తామన్నారుగా..!? ఏమిటది...?"

"నీకు చేతకాక కాదు... మండిపోతున్న ధరలకు భయపడి ఆ సాకుతో ఈసారి మామిడికాయ పచ్చళ్ళు పెట్టనని అమ్మాయికి అబద్ధం చెప్పావు... వాళ్ళ అత్తమ్మ ప్రేమతో అడిగింది కదా అని కాదనలేక అది నీతో చెప్పింది. బిడ్డమాట కాదనలేక నువ్వు నీతో కాదనలేక పోయావు... కొంత మనకు శ్రమ కలిగినా ఫలితం దక్కింది..."

"...!!?"

"ఆలోచిస్తావేంటే!మనం పెట్టుకోకపోయినా అమ్మా యికి చేసిపెట్టిన పచ్చళ్ళు మనకు కొద్ది కొద్దిగా 30